DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 08-04-2026

## సింగరేణి అద్దె వాహనాల
# టెండర్లలో అవకతవకలు

- బినామీ కాంట్రాక్టర్ కు టెండర్ వచ్చేలా చక్రం తిప్పినట్లు అధికారుల పై ఆరోపణలు
- ఆదివాసీలకు మాత్రమే కఠిన నిబంధనలు...
- గిరిజనేతరులకు సడలింపులా?
- విజిలెన్స్ కు పిర్యాదు చేసిన ఆదివాసీ ల్యాండ్ లూజర్స్ అసోసియేషన్

3





# బాస్ భరోసా

## ఆదివాసి అభివృద్ధే ఎజెండాగా..

- గొత్తి కోయిలకు సామాజిక ఆర్థిక ప్రగతే లక్ష్యంగా..
- పోలీస్ శాఖ ప్రణాళిక బద్ధమైన అడుగులు..
- బాహ్య ప్రపంచానికి చేరువయ్యేలా గిరిజన అభివృద్ధి..
- అభివృద్ధి మంత్రంతోనే మావోల నియంత్రణ..
- కర్రెగుట్ట ప్రాంతానికి పర్యాటక హంగులు..
- ఆ దిశగానే పక్కా ప్రణాళికలు..
- మావో రహిత తెలంగాణ కొనసాగింపే లక్ష్యంగా రక్షణ చర్యలు..
- తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి స్పష్టీకరణ..
- అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన పోలీస్ బాస్..

ఏప్రిల్ 07 డిడి9 వార్త వెంకటాపురం.

తెలంగాణ పోలీస్ బాస్ శివధర్ రెడ్డి ములుగు జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతంలో జరిపిన పర్యటన ప్రజల్లో మనోధైర్యాన్ని నింపింది. కగార్ ఆపరేషన్ అనంతరం దాదాపు మావోరహిత రాష్ట్రంగా అవతరించిన తెలంగాణకు పోలీస్ బాస్ అయిన డిజిపి ఏకంగా కర్రెగుటల్లో పర్యటించి అక్కడ గిరిజనులకు గొత్తి కోయలకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖ పరంగా ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి కోసం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఒకప్పటిలాగా మావోల ఇలాఖాలోనే వారు లేని పరిస్థితి రావడానికి కారణం అభివృద్ధి మాత్రమే అన్నారు. మావోయిస్టుల లొంగుబాట్ల వెనక అణిచివేత అంతమొందించే ఆలోచనలకు తావు లేకుండా కేవలం అభివృద్ధి ఉపాధి లాంటి భరోసాను కల్పించడం వల్లే వందలాదిమంది మావోయిస్టు స్వచ్ఛందంగా తుపాకిని వీడి బాహ్య ప్రపంచానికి వచ్చారని డిజిపి పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణను మావోరహిత రాష్ట్రంగా కొనసాగించే లక్ష్యంతో ముందుకు పోలీస్ శాఖ సమన్వయంతో వెళ్తుందని డీజీపీ స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఆదివాసి ప్రాంతాలను బాహ్య ప్రపంచానికి అనుసంధానం చేసేందుకు అభివృద్ధి ఎజెండాను అమలు చేస్తున్నట్టు వివరించారు.

2

## కమలాపురం గిరిజన సొసైటీ ఇసుక ర్యాంపు గుత్తేదారు దౌర్జన్యం..

- రైతుల పట్టా భూముల్లో భారీగా ఇసుక గుట్టలు..
- కౌలు అడిగిన రైతులతో నానా దుర్భాషలు

8






8

## లంచం ఇస్తే లైసెన్స్ జారీ

- ఫెర్టిలైజర్ లైసెన్స్ కోసం రూ.1 లక్ష 25 వేలు డిమాండ్
- మరో లక్ష కోసం పలు మార్లు ఫోన్ చేసి డిమాండ్ చేసిన రాజేంద్రనగర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ డీన్ మంతటి గోవర్ధన్




# బాస్ భరోసా



- గొత్తి కోయలు సామాజిక ఆర్థిక ప్రగతే లక్ష్యంగా..
- పోలీస్ శాఖ ప్రణాళిక బద్ధమైన అడుగులు..
- బాహ్య ప్రపంచానికి చేరువయ్యేలా గిరిజన అభివృద్ధి..
- అభివృద్ధి మంత్రంతోనే మావోల నియంత్రణ..
- కర్రెగుట్ట ప్రాంతానికి పర్యాటక హంగులు..
- ఆ దిశగానే పక్కా ప్రణాళికలు..
- మావో రహిత తెలంగాణ కొనసాగింపే లక్ష్యంగా రక్షణ చర్యలు..
- తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి స్పష్టీకరణ..
- అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన పోలీస్ బాస్..

## ఆదివాసి అభివృద్ధే ఎజెండాగా..

**తెలంగాణ పోలీస్ బాస్ శివధర్ రెడ్డి ములుగు జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతంలో జరిపిన పర్యటన ప్రజల్లో మనోధైర్యాన్ని నింపింది. కగార్ ఆపరేషన్ అనంతరం దాదాపు మావోరహిత రాష్ట్రంగా అవతరించిన తెలంగాణకు పోలీస్ బాస్ అయిన డిజిపి ఏకంగా కర్రెగుటల్లో పర్యటించి అక్కడ గిరిజనులకు గొత్తి కోయలకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖ పరంగా ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి కోసం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఒకప్పటిలాగా మావోల ఇలాఖాలోనే వారు లేని పరిస్థితి రావడానికి కారణం అభివృద్ధి మాత్రమే అన్నారు. మావోయిస్టుల లొంగుబాట్ల వెనక అణిచివేత అంతమొందించే ఆలోచనలకు తావు లేకుండా కేవలం అభివృద్ధి ఉపాధి లాంటి భరోసాను కల్పించడం వల్లే వందలాదిమంది మావోయిస్టు స్వచ్ఛందంగా తుపాకిని వీడి బాహ్య ప్రపంచానికి వచ్చారని డిజిపి పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణను మావోరహిత రాష్ట్రంగా కొనసాగించే లక్ష్యంతో ముందుకు పోలీస్ శాఖ సమన్వయంతో వెళ్తుందని డీజీపీ స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఆదివాసి ప్రాంతాలను బాహ్య ప్రపంచానికి అనుసంధానం చేసేందుకు అభివృద్ధి ఎజెండాను అమలు చేస్తున్నట్టు వివరించారు.**






**ఏప్రిల్ 07 డిడి9 వార్త వెంకటాపురం.**

జిల్లాలోని కర్రెగుట్టలు ప్రకృతి సౌందర్యానికి నిలువైన ప్రాంతం మావోయిస్టుల రహిత ప్రాంతంగా అవతరించిందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ప్రకటించారు మంగళవారం జిల్లాలో పర్యటించిన పామునూరు వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి గిరిజన ప్రాంతాల ప్రగతికి బాటలు వేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ కర్రెగుట్టలపై మావోయిస్టుల ప్రభావం శూన్యమని ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా గోత్తి కోయ ప్రజలకు అండగా ఉంటూ వారి సామాజిక ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అందులో భాగంగానే పామనూరుకు చెందిన ఏడు కుటుంబాల ఉమ్మడి ఉపాధి కోసం ఒక ఆటోను, ఒక ద్విచక్ర వాహనాన్ని అందజేయడంతోపాటు వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అటవీ సంపద, ప్రకృతి అందాలతో అలరారుతున్న కర్రెగుట్టలను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఇక్కడికి వచ్చే పర్యాకులకు రక్షణ కల్పించే లక్ష్యంతో పోలీసు హెడ్ పోస్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. పాలనలో పరదర్శకత వేగాంతమైన అభివృద్ధి కోసం అటవీ, రెవెన్యూ సిఆర్పిఎఫ్ మరియు పోలీస్ శాఖల మధ్య మెరుగైన సమన్వయాన్ని పెంచేందుకు ఒక ప్రత్యేక సమన్వయ కేంద్రాన్ని కూడా ఆయన ప్రారంభించారు. వెంకటాపురం పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమానికి డీజీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సుమారు 3000 మంది పాల్గొ న్న ఈ సభలో డీజీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, ప్రాణాల కంటే ఏది మిన్న కాదని ప్రజలకు పిలుపునిచ్చారు. సందర్భంగా 200 మంది వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేయడంతో పాటు, ఆ శాఖ ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, వాహనదారుల ఆరోగ్య భద్రతపై ఆరా తీశారు. డిజిపి శివధర్ రెడ్డి పామునూరులోని సిఆర్పిఎఫ్ 39వ బెటాలియన్ ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ ఎఫ్ఓబిని సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న జవాన్లతో ఆయన ముఖాముఖి మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో జవాన్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కర్రెగుట్టలు వంటి కొండ ప్రాంతాల్లో వ్యూహాత్మక పట్టు సాధించడానికి మావోయిస్టు రహిత ప్రాంతంగా కొనసాగించడానికి రాష్ట్ర పోలీస్ సిఆర్పిఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక భద్రతను పటిష్టం చేయడమే ధ్యేయంగా పని చేయాలని సూచించారు.. అనంతరం మురుమూరు గ్రామంలో మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక నర్సరీని డిజిపి శివధర్ రెడ్డి రాష్ట్ర విసిసిఎఫ్ సువర్ణ తో కలిసి ప్రారంభించారు. అటవీ విస్తరణలో మహిళలను భాగస్వాములను చేయడం ద్వారా వారికి స్థిరమైన జీవన ఉపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. నర్సరీ కార్యకలాపాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కెకెన్ సమన్వయంలో జరిగిన ఈ పర్యటనలో పీసీసీఎఫ్ సువర్ణ, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీపీ అనిల్ కుమార్, ఎస్ ఐ బి ఐ జి పి సుమతి, సిఆర్పిఎఫ్ ఐ జి విక్రమ్, ఏటూరు నాగారం ఎఎస్పీ మనం బట్, వెంకటాపురం ముత్యం రమేష్, ఎస్సై తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి అద్దె వాహనాల టెండర్లలో అవకతవకలు





ADIVASI
Singareni Land Loser's Association

- **బినామీ కాంట్రాక్టర్ కు టెండర్ వచ్చేలా చక్రం తిప్పినట్లు అధికారుల పై ఆరోపణలు**
- **ఆదివాసీలకు మాత్రమే కఠిన నిబంధనలు...**
- **గిరిజనేతరులకు సడలింపులా?**
- **విజిలెన్స్ కు పిర్యాదు చేసిన ఆదివాసీ ల్యాండ్ లూజర్స్ అసోసియేషన్**

**మణుగూరు,ఏప్రిల్ 7,(డిడి9 వార్త)**

మణుగూరు సింగరేణి అద్దె వాహనాల టెండర్ల వ్యవహారంలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూ నిర్వాసితుల ఆర్థికాభివృద్ధి కోసం వాహనాల టెండర్లలో అవకాశాలు కల్పించాల్సిన సింగరేణి అధికారులు, తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆదివాసీ సింగరేణి ల్యాండ్ లూజర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఆరోపించింది. టెండర్ ప్రక్రియలో “ఒక కుటుంబానికి ఒక్కరే పాల్గొనాలి” అనే నిబంధనను కేవలం ఆదివాసీ నిర్వాసితులకు మాత్రమే వర్తింపజేస్తూ, గిరిజనేతరులకు మాత్రం అదే నిబంధనను పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. MN12500112 (తేదీ: 09.01.2026) టెండర్‌లో పాల్గొనడానికి ఆదివాసీల నుంచి ఫీజులు తీసుకుని, చివరకు వారికి అవకాశం నిరాకరించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ విషయంపై వివరణ కోరగా, అధికారులు విభిన్న సమాధానాలు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేశారని అసోసియేషన్ తెలిపింది.

మరోవైపు, క్వాలిటీ డిపార్ట్‌మెంట్ టెండర్ (MN1200111, తేదీ: 08.01.2026)లో మాత్రం ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గిరిజనేతరులకు టెండర్లలో పాల్గొనే అవకాశం కల్పించి, వారిలో ఒకరికి టెండర్ కేటాయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారుల అనుకూలతతో బినామీ కాంట్రాక్టర్‌కు టెండర్ దక్కేలా నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరించారని, రూ.2.70 లక్షల గుడ్‌విల్‌తో ఈ టెండర్ హస్తగతం చేసుకున్నట్టు సమాచారం ఉందని అసోసియేషన్ పేర్కొంది. ఈ మొత్తం వ్యవహారం అధికారుల కనుసన్నల్లోనే జరిగిందని వారు ఆరోపిస్తున్నారు.

ఈ నేపథ్యంలో సింగరేణి సీఎండీ, విజిలెన్స్ విభాగానికి అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి అక్రమ టెండర్లను రద్దు చేయాలని, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, తమ డిమాండ్లు నెరవేర్చకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టపరమైన పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇకనైనా అధికారులు తమ వ్యవహార శైలిని మార్చుకోవాలని, లేకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

# గంగిడి లక్ష్మారెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళులు



**జనగామ ఏప్రిల్ 7 (డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలం నిండిగొండ గ్రామ ఉప సర్పంచ్ గంగిడి లక్ష్మారెడ్డి ఆకస్మిక గుండెపోటుతో మరణించగా, ఆయన పార్థివ దేహానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మరణం తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు. మండలంలో జరిగే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే నిబద్ధత కలిగిన నాయకుడని ఆయనను స్మరించారు. మండల కాంగ్రెస్ పార్టీకి, గ్రామ ప్రజలకు, ముఖ్యంగా వారి కుటుంబానికి ఇది తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి,లింగజీ, భాస్కర్ రెడ్డి ఇతర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల సమావేశం



- **నాయి బ్రాహ్మణలు సంఘటితమే లక్ష్యంగా పనిచేయాలి**
- **నాయి బ్రాహ్మణులు ఐక్య పోరాటలు సిద్ధంగా ఉండాలి**
- **నాయి బ్రాహ్మణ జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్**

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవి పేట గ్రామంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల సమావేశం కురుమళ్ళ సంపత్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ ముత్యాల రాజు హాజరయ్యారు రవీందర్ మాట్లాడుతూ మండలంలోని నాయి బ్రాహ్మణల సమస్యలపై అందరూ సంఘటితం కావలసిన సమయం వచ్చిందన్నారు నాయి బ్రాహ్మణుల ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు మండల కేంద్రాలలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకొనుటకు కైసంఘటితంగా ఉండాలని అలాగే దేవాలయాలు జాతరలో వృత్తిపై హక్కులు సాధించుకోవాలన్నారు వృత్తిపై కార్పొరేట్ శక్తుల దాడిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలనీ ఆయన పిలుపునిచ్చారు అనంతరం మండల కమిటీని గ్రామ కమిటీల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా కురుమళ్ళ సంపత్ ఉపాధ్యక్షులుగా దుబ్బాక ప్రవీణ్ ప్రధాన కార్యదర్శిగా మురహరి సంపత్ కోశాధికారిగా చెన్న శ్రీనివాస్ సహాయ కార్యదర్శిగా మొగిలిచర్ల అనిల్ సభ్యులుగా మద్రిపల్లి కిషన్ చెన్న కుమార్ చెన్న భూమయ్య చెన్న శంకర్ దుబ్బాక క్రాంతి కురుమళ్ళ భద్రయ్య దేవరకొండ వేణు దేవరకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మక్కజొన్నకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



- **అఖిల భారత కిసాన ఫెడరేషన్ రైతు సమాఖ్య?**

**డి డి 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర కిఏఐకేఎఫ్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించనైనది అఖిలభారత కిషన్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సందర్భంగా రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ ములుగు జిల్లాలో ఏ ఒక్క కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని అన్నారు ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా దళారులకు వరముగా మారి మధ్య దళారులు కింటాకు 1800 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ ద్వారాగ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి ఎమ్మెస్పీ ధర కింటాకు 2400 రూపాయలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు గ్రామాల్లో దళారీ వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేయని వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఆరుగాలం కష్టపడి అదనపు పెట్టుబడులు పెట్టి ప్రతి పంటకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్నను సాగు చేసిన రైతులకు అప్పులు ఫెరిగిపోయి ఎమ్మెస్ ధర కింటాక్ 2400 ధర రాకపోతే రైతులు నష్టపోతారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేసి అప్పుల ఊబి నుండి రైతులనుకాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు పాల్గొన్న జిల్లా కమిటీ నాయకులు మాదా స్ ఆదిరెడ్డి రాస రాజన్న నూనెవత్ చంద్రు నాయక్ వడ్లూరి వెంకన్న పాల్గొన్నారు

# ఈవియం గోదాం నెలవారి తనిఖీ

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**డి డి 9 వార్త ములుగు టౌన్**



ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాము వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను తనిఖీ చేశారు గోదాంలో అమర్చిన సీసీ కెమెరాల పనితీరును అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫైర్ ఫైర్ ఎక్స్‌టింగిషర్ ను ఇతర అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఉన్న పోలీస్ బందోబస్తును మరియు రిజిస్టర్లను కలెక్టర తనిఖీ చేశారు భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే గోదాం తనిఖీ చేయడం జరిగిందని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎండి సలీం డిప్యూటీ తాహసిల్దార్ నితీష్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ మనోహర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# టెస్కో ద్వారా చేనేత ఉత్పత్తుల కొనుగోలు చేయాలి



- పాఠశాల యూనిఫాంలు బెడ్‌షీట్లు టెస్కో ద్వారానే కొనాలి- చేనేత వర్గాల డిమాండ్



**పాలకుర్తి ఏప్రిల్ 07 (డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక జనగామ జిల్లా అధ్యక్షులు మరియు పాలకుర్తి మండల పద్మశాలి సంఘం కోశాధికారి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో నేతన్న రైతన్నలు రెండు కళ్లలాంటి వారని కూరపాటి సుదర్శన్ పేర్కొన్నారు ప్రతి మనిషికి బట్ట పొట్ట ముఖ్యమని అందులో బట్టలు నేసే నేతన్న జీవనోపాధిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులు చద్దర్లు బెడ్ షీట్లు వంటి వస్త్రాలను ప్రభుత్వ రంగ సంస్థ అయిన టెస్కో ద్వారా కొనుగోలు చేయకుండా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా ఓపెన్ టెండర్లకు వెళ్లడం వల్ల నేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన గురుకుల పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులు బెడ్ షీట్లు చద్దర్లు టవల్స్ తయారీకి సంబంధించిన సుమారు రూ.250 కోట్ల ఆర్డర్‌ను టెస్కోకు ఇవ్వకుండా రద్దు చేసి ఓపెన్ టెండర్లకు ఆహ్వానించడం చేనేత రంగానికి పెద్ద దెబ్బ అని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 400 చేనేత సహకార సంఘాలు మాక్స్ సొసైటీలలో పని చేస్తున్న వేలాది నేత కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడిందని తెలిపారు గతంలో ప్రభుత్వాలు చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను కొనుగోలు చేసి రేషన్ దుకాణాల ద్వారా జనతా చీర ,జనతా దోతి పేరుతో ప్రజలకు అందించేవని గుర్తు చేశారు ప్రస్తుతం కూడా ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తూ చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు ఇటీవల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చినట్టే ఇచ్చి నిలిపివేయడం ఇప్పుడు రూ.250 కోట్ల విలువైన ఆర్డర్‌ను రద్దు చేయడం నేత కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి చేనేత కార్మికులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు బెడ్ షీట్లు చద్దర్లు వంటి వస్త్రాలను అందించడం సాధారణ ప్రక్రియ కాబట్టి గతంలాగే ప్రభుత్వ రంగ సంస్థ టెస్కో ద్వారానే చేనేత సహకార సంఘాలకు ముందుగానే ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు

# కళ్యాణ లక్ష్మి – షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం ....

- కళ్యాణ లక్ష్మి – షాది ముబారక్ చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు సాయం
- 29 మందికి రూ. 29 లక్షలకు పైగా ఆర్థిక సహాయం
- కరకగూడెం ఎంఆర్ఓ కార్యాలయంలో కార్యక్రమం
- పేద కుటుంబాల వివాహాలకు ప్రభుత్వం అండ – ఎమ్మెల్యే,అర్హులందరికీ పథకాల లబ్ధి అందిస్తాం..
- కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు,పెద్ద ఎత్తున హాజరైన గ్రామస్తులు, కార్యకర్తలు...



**కరకగూడెం, ఏప్రిల్ 7, డి డి 9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని ఎం ఆర్ఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 29 మంది లబ్ధిదారులకు రూ. 29,03,364 విలువైన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన అమ్మాయిల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దినేష్ కుమార్, ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఎంఈఓ, ఎంపీఓ, హౌసింగ్ ఏఈ, ఏపీఎం తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, , రాందాస్ నాయక్, జలగం క్రిష్ణ, పోలేబోయిన తిరుపతయ్య, నాగబండి వెంకటేశ్వర్లు, , పడిగ సమ్మయ్య, నేతాజీ, సాగర్, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు. ఇంకా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు....

# ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం




- శాస్త్ర విజ్ఞానంతో మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు
- డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్

**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన ఫ్లకార్డ్ నినాదా లతో కొనసాగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆరోగ్యం కోసం కలిసి, శాస్త్రానికి మద్దతుగా నిలబడండి Together for health. Stand with science అనే థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించచడం జరిగిందని తెలిపారు విజ్ఞాన శాస్త్రంతో కలిసి ఆరోగ్యం కోసం ఐక్యంగా ఉందాం అనే ఈ సంవత్సరం థీమ్ తో ఐక్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేసే అందరిని ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని తపనతో పని చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు ఆరోగ్యకరమైన జీవనశైలి వ్యాయామం పోషకాహారము మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని చేతులు శుభ్రంగా ఉంచుకోవడం దురవాలాట్లకు దూరంగా ఉండడం మొదలగు ఆరోగ్య సూత్రాలను పాటిం చాలని ప్రజలను కోరారు అపోహ లు మూఢ నమ్మకాలకు దూరంగా ఉంటూ శాస్త్రపరమైన అవగాహనతో ముందుకు సాగితేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవు తుందని తెలిపారు ఆరోగ్య సిబ్బందితోపాటు ప్రజా ప్రతిని ధులు యువజన సంఘం నాయకులు మహిళా సంఘ ప్రతినిధులు వారి వారి బాధ్యతగా ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధ వహించేటట్లు చూడాలని విజ్ఞాన శాస్త్రం రోజురోజుకి పెరిగిపోతుందని దానికనుగుణం గా ములుగు జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ లాంటి సంస్థలలో ప్రావీణ్యులైన డాక్టర్లు పనిచేస్తున్నారని వారి సేవలను వారి సూచనలను ప్రజలు పాటించి ఆరోగ్యవంతులుగా తయారవుతారని విశ్వసించారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందిని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీలో పోషకాహార ప్రాముఖ్యతను దురవాలవాట్ల కలిగే అనారోగ్యాన్ని ఆరోగ్య సూత్రాలు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది మెడికల్ కాలేజ్ విద్యార్థులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినీలు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు నినాదాలతో గవర్నమెంట్ జన రల్ హాస్పటల్ ములుగు నుండి డీ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ ములుగు వరకు ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు అటు తరువాత ములుగు జిల్లా సాంస్కృతిక కళాజాత బృందం ఆరోగ్య సూత్రాల మీద పాటలతో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్ ములుగు మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ అనేష్ మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, మాస్ మీడియా అధికారి సంపత్ ప్రోగ్రాం మానిట రింగ్ సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి సురేష్‌బాబు ఫార్మసీ డిస్టిక్ స్టోర్ ఇన్చార్జ్ వినోదర్ హెచ్ ఇ తిరుపతయ్య ప్రజా ప్రతిని ధులు మెడికల్ కాలేజ్ ట్యూటర్స్ టి ఎస్ఎస్ కళాకారుల బృందం పోలీస్ అధికారులు ములుగు మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు పాల్గొన్నారు




# ఆలయాన్ని సందర్శించిన ఎంపీ డా. కడియం కావ్య



**జనగామ ఏప్రిల్ 7(డిడి 9 వార్త ) బ్యూరో**

వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.14.44 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆలయాన్ని సందర్శించి పనులపై సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కేంద్ర మంత్రులు, పురావస్తు శాఖతో సమన్వయం ఫలితంగానే నిధులు సాధ్యమైనట్లు ఎంపీ తెలిపారు. ఆలయ పరిసరాల సుందరీకరణతో పాటు వరంగల్ ఈస్ట్ పరిధిలోని 14 ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామ

## ఎమ్మెల్యే పాయం కు ఆహ్వానం..



- **ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందించిన అంబేద్కర్ సేవా సమితి ప్రతినిధులు.**

**మణుగూరు. ఏప్రిల్ 7 (డి డి 9వార్త)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు, అంబేద్కర్ సేవా సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కలిసి జయంతి వేడుకలకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మణుగూరు మండల అధ్యక్షులు వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష, అధ్యక్షులు మద్దెల భద్రయ్య, అంబేద్కర్ సేవాసమితి అధ్యక్షులు మయ్య శీను, మాల మహానాడు నాయకులు వేర్పుల శంకర్ పాల్గొన్నారు.

# గూడూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వెంటనే ప్రారంభించాలి రైతుల రాస్తారోకో

పాలకుర్తి ఏప్రిల్ 07(డిడి 9 వార్త)

పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు.



మంగళవారం గూడూరు గ్రామంలో రైతు సంఘం మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాచర్ల సారయ్య మాట్లాడుతూ గూడూరు క్లస్టర్ పరిధిలో సుమారు 20 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న పంట సాగు చేశారని తెలిపారు అయితే పాలకుర్తి మండల కేంద్రంలో మాత్రమే మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం ప్రారంభించి గూడూరు రైతులను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు కొనుగోలు కేంద్రాలు లేక పోవడంతో రైతులు గత్యంతరం లేక ప్రైవేట్ వ్యాపారులకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని చెప్పారు ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం క్వింటాలుకు రూ.2400 లభించాల్సి ఉండగా ప్రైవేట్ వ్యాపారులు కేవలం రూ.1900కే కొనుగోలు చేస్తున్నారని దీంతో ప్రతి క్వింటాకు రూ.500 నష్టం జరుగుతోందన్నారు ఈ పరిస్థితుల్లో గూడూరు క్లస్టర్ రైతులకు మొత్తం సుమారు రూ.30 లక్షల వరకు నష్టం వాటిల్లుతోందని వివరించారు రైతులు ఒక్క ఎకరానికి సుమారు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టారని అయినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పి బస్తాలు ఇతర సామగ్రి అందించినప్పటికీ గత పది రోజులుగా రైతులు ఎదురుచూస్తున్నా కేంద్రం ప్రారంభం కాలేదని అన్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మరియు సంబంధిత అధికారులు స్పందించి గూడూరులో వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు చేయాలని కోరారు లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎఫ్ఎఫ్‌సి మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, బెల్లి సంపత్, పులి సోమనాదం, పనికిరా చేరాలు, జ్యోతి యాదయ్య, తోటకూరి నరసయ్య తదితరులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## ఎస్సారెస్పీ కాలువ ద్వారా లక్నవరం చెరువులోనికి నీళ్లు ఇవ్వాలి



- **రాయినిగూడెంలో ఎండుతున్న పంట పొలాలు**
- **సిపిఐ పార్టీ ములుగు ఏజెన్సీ జోన్ కార్యదర్శి మంకిడి కృష్ణయ్య డిమాండ్**

**డిడి9 వార్త ములుగు టౌన్**

ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన రాయిని గూడెం పదివేల గ్రామాలకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా లక్నవరం చెరువులోనికి సాగునీరు అందించాలి రాయినిగూడెం తదితర ఏజెన్సీ గ్రామాల్లో వరి పంట పొలాలు సాగునీరు లేక ఎండిపోతున్నాయి. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏజెన్సీ జోన్ కార్యదర్శి మంత్రి కృష్ణ ఆధ్వర్యంలో ఆయా పంట పొలాలను పరిశీలించడం జరిగింది. సాగునీరు లేక ఆయా పంట పొలాలు ఎండిపోయే దశలో ఉన్నాయన్నారు కావున కావున రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా అధికారులు చొరవ తీసుకొని రాయిని గూడెం ప్రజల ఏజెన్సీ గ్రామాలకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా లక్నవరం చెరువులోనికి సాగునీరు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ పరిశీలన బృందంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏజెన్సీ నాయకులు వట్టం సమ్మయ్య ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు పోతయ్య రమేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# మండలగూడెంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం

**జనగామ ఏప్రిల్ 7(డిడి 9వార్త )బ్యూరో**

మండలగూడెం (ALMSC) పరిధిలోని అంగన్వాడి 1వ, 2వ కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి సిబ్బంది గాదె శ్రీలత, గాదె అండాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సమావేశానికి కమిటీ చైర్ పర్సన్ మరియు గ్రామ సర్పంచ్ డ్యాగల రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు ఏదునూరి వనజ, పెసర్ ప్రేమలతతో పాటు గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులు పౌష్టికాహారం తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. గర్భిణీలు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వగలరని అవగాహన కల్పించారు.

## న్యాయవాద వృత్తిని ప్రారంభించిన ఆదివాసీ మహిళ పూనెం శ్రీవాణి..



- **రంగారెడ్డి జిల్లాకోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నిక._**

**మణుగూరు.ఏప్రిల్ 7 (డి డి 9వార్త )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు ప్రాంతానికి చెందిన ఆదివాసీ మహిళ న్యాయవాది పూనెం శ్రీవాణి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా కోర్ట్ నుంచి అత్యధిక మెజారిటీ ఓట్లు సాధించి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. న్యాయవాదిగా వృత్తి ప్రారంభించి కేవలం నాలుగు సంవత్సరాలకే ఎలక్షన్ లో అత్యధిక ఓట్లు సాధించడం, ఆమె చేసిన సేవలకు గుర్తింపు దక్కిందని తోటి న్యాయవాదులు ఆమెను అభినందించారు. మారుమూల గిరిజన ప్రాంతమైన మణుగూరు నుంచి న్యాయవాది వృత్తి ప్రారంభించిన ఆదివాసీ మహిళ పూనెం శ్రీవాణి హైకోర్ట్ కేసులు వాదిస్తూ అత్యంత ప్రతిభ చూపడం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తిగా నిలవడం సంతోషకరమైన అంశం అని తోటి న్యాయవాద మహిళలు ఆమెను అభినందించారు ఆమె తండ్రి పూనెం కాంతరావు, సింగరేణి ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 లో ఈ పి ఆపరేటర్ గా పదవి విరమణ పొందారు. ఆయనకు ఇద్దరు సంతానం కాగా ఒక కుమారుడు లండన్ లో సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు.మరొకరు పూనెం శ్రీవాణి రంగారెడ్డి జిల్లా కోర్ట్ లో న్యాయవాది వృత్తి చేపట్టి సేవలు అందించడం స్ఫూర్తి దాయకం అని పలువురు ప్రశంసిస్తున్నారు.

## జగిత్యాలలో నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ



- **ఎక్స్ ఎమ్మెల్సీ జీవన రెడ్డిని పరామర్శించిన కట్కూరి సందీప్, ఎలుకపల్లి వెంకటేష్**
- **జీవన్ రెడ్డికి మనోధైర్యం చెప్పిన నాయకులు**
- **రాజకీయ, సామాజిక అంశాలపై చర్చ**
- **త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 07 (డిడి9 వార్త):**

జగిత్యాల జిల్లాలో ఈరోజు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కట్కూరి సందీప్ (పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ కంటెస్టెడ్ క్యాండిడేట్) మరియు ఎలుకపల్లి వెంకటేష్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, ఆయనకు మనోధైర్యం చెప్పి ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రజా సేవలో ఎన్నో సంవత్సరాలుగా కీలక పాత్ర పోషించిన జీవన్ రెడ్డి త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్యకి రావాలని ఆకాంక్షించారు. కట్కూరి సందీప్ మాట్లాడుతూ... జీవన్ రెడ్డి ప్రాంతీయ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఆయన అనుభవం, నాయకత్వం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఎలుకపల్లి వెంకటేష్ కూడా జీవన్ రెడ్డి సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని జీవన్ రెడ్డి ని పరామర్శించారు. అనంతరం కొంతసేపు ప్రాంతీయ రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి అంశాలపై పరస్పరం చర్చించారు. ప్రజలతో ఎప్పుడూ అనుబంధం కలిగిన జీవన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

# షేక్ చేసిన గుడ్ మార్నింగ్ కల్చరల్ వైబ్స్!!






- విద్యార్థుల ప్రతిభతో కళకళలాడిన వేడుక
- ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ హాజరు
- ఆకట్టుకున్న సామాజిక అంశాల నృత్య రూపకాలు
- 40 ఏళ్లుగా నాణ్యమైన విద్య అందిస్తున్న పాఠశాలకు ప్రశంసలు
- విద్యాబుద్ధులు నేర్పడంలో "టాప్ స్టార్"గా నిలుస్తున్న స్కూల్

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 07 (డిడి9 వార్త):**

స్థానిక చంద్రశేఖర్ నగర్‌లో గల గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్‌లో మంగళవారం కల్చరల్ మరియు స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ ఆధర్ సండే సమ్మారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రామగుండం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ........ పారిశ్రామిక ప్రాంతంలో గత 40 సంవత్సరాలుగా అత్యుత్తమ నాణ్యమైన విద్యను అందిస్తూ ఎన్నో ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెట్ల సంరక్షణ, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండటం, రైతులు ఎదుర్కొనే కష్టాలు వంటి సామాజిక అంశాలపై నృత్య రూపకాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ కౌటాం సతీష్, 46వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు, పాఠశాల డైరెక్టర్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ ఊర సమ్మి రెడ్డి, ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు పరుపాటి అంజిరెడ్డి, అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి, కార్యదర్శి కొత్త శ్రీనివాస్ రెడ్డి, వాక్ చైర్మన్ మొక్క రాజయ్య, ఏఐజి హాస్పిటల్ న్యూరో సర్జన్ డా. కె. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ రాజకీయాల్లో కలకలం..

- ఫోర్జరీ ఆరోపణలపై కోర్టుకు కేసు
- ఏఐఎఫ్బి అభ్యర్థి కారంగుల వాణిపై తీవ్ర ఆరోపణలు
- నకిలీ పత్రాలతో ఎన్నికల్లో పోటీ చేశారన్న ఆరోపణ
- అభ్యర్థిత్వం రద్దు చేయాలని కోర్టులో పిటిషన్
- యూత్ కాంగ్రెస్ నేత తేజస్విని ప్రకాష్ ఆధ్వర్యంలో చట్టపరమైన పోరాటం

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 07 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ రాజకీయాల్లో సంచలనం రేగింది. ఏఐఎఫ్బి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కారంగుల వాణి (రమ్య) ఫోర్జరీ పత్రాలతో ఎన్నికల్లో పాల్గొన్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానాల్లో కేసులు దాఖలయ్యాయి. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి తేజస్విని ప్రకాష్ నేతృత్వంలో ఈ చట్టపరమైన పోరాటం కొనసాగుతోంది. కారంగుల వాణి నకిలీ ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం సమర్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో W.P. No.10304/2026గా, అలాగే పెద్దపల్లి జిల్లా కోర్టులో EP/OP No.1/2026గా విచారణలో ఉంది. హైకోర్టు ఇప్పటికే ప్రతివాదులకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఫోర్జరీకి పాల్పడిన వారిని అనర్హులుగా ప్రకటించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదం రామగుండం రాజకీయాల్లో మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ కేసు పరిణామాలు రాబోయే రోజుల్లో రామగుండం రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మండపాక గ్రామంలో చెత్త కుప్పలు పంచాయతీ నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం





- ట్రాక్టర్ రాకపోవడంతో జాతీయ రహదారి పక్కన చెత్త పోస్తున్న పరిస్థితి – వ్యాధుల భయం

**వాజేడు, ఏప్రిల్ 7 (డీడీ9 వార్త):•**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని మండపాక గ్రామంలో గ్రామపంచాయతీ నిర్లక్ష్యం బహిర్గతమైంది. చెత్త సేకరణకు వినియోగించే పంచాయతీ ట్రాక్టర్ గ్రామానికి రావడం నిలిచిపోవడంతో గ్రామం చెత్త కుప్పలతో నిండిపోతోంది. ఇళ్లలో పేరుకుపోతున్న చెత్తను ఎక్కడ వేయాలో తెలియక గ్రామస్థులు జాతీయ రహదారి పక్కనే చెత్తను పోయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో రహదారి పక్కన చెత్త గుట్టలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఇది కేవలం పరిశుభ్రత సమస్య మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. గ్రామస్థుల ప్రకారం, ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పంచాయతీ సెక్రటరీతో పాటు సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఆరు నెలలుగా ట్రాక్టర్ రాకపోయినా పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కన చెత్త వేయడం వల్ల ప్రయాణికులకు కూడా తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ప్రమాదాలకు కూడా కారణమవుతుందని స్థానికులు చెబుతున్నారు. రాబోయే కాలంలో వర్షాలు పడితే పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పంచాయతీ ట్రాక్టర్‌ను క్రమం తప్పకుండా పంపించి చెత్తను సకాలంలో తొలగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ములుగు జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి



- ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర గారికి వినతి పత్రం
- బిఆర్ఎస్ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిలమహేష్ నాయకులు అన్న తిరుపతి

**డిడి9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అనేక అవస్థలకు గురవుతున్నారని తక్షణమే ములుగు జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్న పంటను రైతుల నుండి నేరుగా కోనే విధంగా చర్యలు చేపట్టాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ గారికి ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్ మరియు నాయకులు అన్న తిరుపతి వినతి పత్రం అందజేశారు కొనుగోలు కేంద్రాలు లేక రైతులు పంటను వారి చేలలోనే నిల్వ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని దానిని కొంతమంది దళారులు ఆసరాగా చేసుకుని తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ రైతులకు లాభాలు రాకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని కలెక్టర్ గారి దృష్టికి కోగిల మహేష్ తీసుకెళ్లారు దయచేసి రైతుల కోసం ప్రభుత్వానికి తెలిపి తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలని వారు కోరారు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు

# మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- * అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) డిమాండ్

**గుండాల ఏప్రిల్ 07, (డీ డి వార్త):**




మండలంలో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు, గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, గడ్డం లాలయ్య లు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ... ప్రభుత్వం 202526 గాను మద్దతు ధర క్వింటాకు రూ.2400 ఉండగా ప్రవేట్ వ్యాపారస్తులు 1800 రూపాయలకే కొంటున్నారని, యాసంగి సీజన్లో అనేక కష్టాలు పడుతూ మొక్కజొన్న పంటను పండిస్తే రైతులకు కనీసం పెట్టుబడి కూడా రావట్లేదని వాపోయారు. ప్రభుత్వం మార్క్ పేడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా మండల తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీఅఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు యాసారపు వెంకన్న, పర్శిక రవి, ఈసం కృష్ణన్న, కల్తీ మల్లన్న, మానాల ఉపేందర్, పాయం ఎల్లన్న, బానోతు లాలు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఎంపీ రఘురామ రెడ్డికి వినతి

**బోనకల్,ఏప్రిల్ 07,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో ఉన్న రైల్వే గేటు వద్ద ఆంధ్ర బ్రిడ్జి లేకపోవడం వల్ల గ్రామస్తులు రైతులు వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంగళవారం ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి దృష్టికి మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు తీసుకువెళ్లారు, గోవిందాపురం ఏ గ్రామంలో డిప్యూటీ సీఎం ద్వారా రోడ్డు నిర్మాణం జరిగినది. కానీ రైల్వే గేటు వద్ద గంటలు తరబడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని ఎంపీకి ఆయన వివరించారు, భాగం నాగేశ్వరరావు ద్వారా విషయం తెలుసుకున్న ఎంపీ రఘురాంరెడ్డి త్వరలోనే రైల్వే అధికారులతో మాట్లాడి అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు

## ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళల ఆత్మగౌరవం



- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మున్సిపాలిటీలో అట్టహాసంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్ ఏప్రిల్ 07 ( డిడి 9 వార్తా ప్రతినిధి )

మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో కలిసి చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్,కోస్గి శ్రీనివాస్,సోమ్లా నాయక్,కమ్మరి జయమ్మ జనార్దన్ చారి,అనిత శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగన్,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, ఇందూరి శ్రీనివాస్,పీర్లగూడ మహేష్ గౌడ్,చిల్కామర్రి నరసింహ,రాజు,యువ నాయకుడు నవీన్ చారి,గోవింద్ నాయక్,అంజి నాయక్, మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్,నాయకులు ఆంజనేయులు గౌడ్,కొండారెడ్డి సుమన్,నరసింహ గౌడ్,అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిపై కన్ను కబ్జా చేసేందుకు పన్నాగం

- 400 గజాల స్థలం స్వాహా చేసేందుకు భారీ స్కెచ్
- అడ్డుకున్న గ్రామస్థులు, జిల్లా కలెక్టర్ కు,రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు
- ప్రజా అవసరాల కోసం ఈ స్థలాన్ని కేటాయించాలి

రాజేంద్రనగర్ ఏప్రిల్ 07 డిడి 9 వార్త

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడ ఎర్రబోడాలో ప్రభుత్వానికి సంబంధించిన 2 ఎకరాల పై చిలుకు భూమి ఉంది. ఇందులో కొంత మేర దేవాలయం నిర్మించగా మరి కొంత భూమి అన్యాక్రాంతానికి గురైంది, మిగిలిన భూమిని ఎవరికి తోచిన విధంగా వారు కబ్జా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. గ్రామస్థుల వివరాల




ప్రకారం..సర్వే నంబర్ 7లో ఉన్న పోచమ్మ దేవాలయానికి అనుకుని ఉన్న స్థలంపై కబ్జా దారుల కన్ను పడింది. సుమారు 400 గజాల స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారని అక్కడి నివాసితులు ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత వ్యక్తులతో గ్రామస్తులు వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దేవాలయానికి చెందిన ఈ భూమిలో ఎలాంటి నిర్మాణాలు అనుమతించబోమని గ్రామస్తులు స్పష్టం చేస్తూ, పనులను అడ్డుకున్నారు.

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో**

ఆర్‌డీవో తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.రెవిన్యూ అధికారులు పాతిన బోర్డు తొలగించి నిర్మాణ పనులకు పూనుకున్నారని,అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజా అవసరాల నిమిత్తం ఉపయోగించాలని కోరారు. ఇలాగే వదిలేస్తే అక్రమార్కులు మళ్లీ కబ్జా చేసేందుకు వెనకడుగు వేయబోరని కావున అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్ బి పల్లిలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్..

- మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో పలువురు చేరిక
- 
- కో-ఆర్డినేటర్ అంబటి పెద్దోళ్ల కృష్ణయ్య,1వ వార్డు సభ్యులు అంబటి మానస,బీఎస్పీ పార్టీ ఎమ్మె శ్రీశైలంకు
- 
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు 7 ఏప్రిల్ డిడి 9 వార్త ప్రతినిధి



కొత్తూరు మండల పరిధిలోని ఎస్.బి పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మంగళవారం నాడు మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతు సంఘం కోఆర్డినేటర్ అంబటి పెద్దోళ్ల కృష్ణయ్య, 1వ వార్డు సభ్యులు అంబటి మానస రమేష్, అలాగే బిఎస్పీ పార్టీకి చెందిన యువ నాయకులు ఎమ్మె శ్రీశైలం తదితరులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై వీరు పార్టీలో చేరినట్లు తెలుస్తోంది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగల్లా హరినాథ్ రెడ్డి,వార్డు సభ్యుడు లింగారం సురేష్ గౌడ్,నందు,ఎమ్మె శ్రీశైలం, ఎమ్మె ప్రవీణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న కాలనీలు బస్తీలు

- ఎక్కడికక్కడ జామ్ అయిన డ్రైనేజీ లైన్లు
- కనీస మరమత్తులకు నోచుకొని బోర్ మోటార్,జెట్ మిషన్ వాహనం
- మరమత్తులు చేయించాలని మొత్తుకుంటున్నా పెడచెవిన పెడుతున్న అధికారులు
- ఇబ్బందులు పడుతున్న జాగీర్ ప్రజానీకం
- ప్రజా సమస్యలు పట్టించుకునే నాథుడే లేడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

రాజేంద్రనగర్ ఏప్రిల్ 07 డిడి 9 వార్త

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ గా ఉన్నప్పుడే బాగుండే,ఏ సమస్య ఉన్నా స్థానిక ప్రజా ప్రతినిధి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకునే వాళ్లమని, జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వాళ్ల బాధతో కూడిన మెసేజ్ సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతుంది.రాజేంద్రనగర్ సర్కిల్ జాగీర్ పరిధిలోని కృష్ణారెడ్డి కాలని,శ్రీరామ్ నగర్, మాధవినగర్,శాంతినగర్ నగర,శివసాయినగర్, జే.ఎన్.ఎన్..యూ.ఆర్.ఎం, ఫేజ్ 1,2,పిరం చెరువు, ప్రాంతాల్లో డ్రైనేజీ





ఎక్కడికక్కడ జామ్ అయి పొంగిపొర్లుతో ఇళ్లలోకి మురుగునీరు వచ్చి చేరుతుందని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లి తమ సమస్యకు పరిష్కారం చూపాలని విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జెట్టింగ్ మిషన్ మొరాయించింది,మిషన్ లో నీరు నింపుకునే బోరు మోటార్ వైర్ కాలిపోయింది బాగుచేయించాలని అధికారులకు చెప్పి నెలరోజులు దాటింది, బాగుచేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు అలసత్వం వహిస్తూ ప్రజా సమస్యలను మరింత జటిలం చేస్తున్నారని కార్యాలయ సిబ్బంది చర్చించుకోవడం కూడా గమన్హారం.అధికారులకు మేము పన్నులు కట్టడం లేదా మా సమస్యలు పరిష్కరించడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.? జాగిర్ ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఆయా కాలనీలో బస్తీల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను కనుగొని వాటికి తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# కమలాపురం గిరిజన సొసైటీ ఇసుక ర్యాంపు గుత్తేదారు దౌర్జన్యం..





- **రైతుల పట్టా భూముల్లో భారీగా ఇసుక గుట్టలు..**
- **కౌలు అడిగిన రైతులతో నానా దుర్భాషలు**
- **గుత్తేదారు బాధిత రైతు కుర్రి నాగేశ్వరరావు ఆవేదన..**

**మణుగూరు.ఏప్రిల్ 7**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కమలాపురం గిరిజన సొసైటీ పేరుతో నడుస్తున్నటువంటి ఇసుక ర్యాంపు గుత్తేదారు గోదావరి నదిలో నుండి తీస్తున్నటువంటి ఇసుకను డంపింగ్ చేయడం కొరకు పక్కనే గోదావరి నదిని ఆనుకుని ఉన్నటువంటి అన్నారం రెవెన్యూ గ్రామంలోని పట్టా భూముల్లో ఈ యొక్క ఇసుకను డంపింగ్ చేయడం కొరకు అక్కడి రైతులను మభ్యపెట్టి 40 వేల రూపాయలను కౌలు గా ఇస్తామని చెప్పి రైతుల పట్టా భూముల్లో గుట్టలు,గుట్టలుగా ఇసుక కుప్పలు పోస్తూ, తన ఇష్టం వచ్చిన దగ్గర పెద్ద పెద్ద JCB యంత్రాలతో మట్టిని తవ్వి గోదావరి నదిలోకి రహదారులు నిర్మిస్తున్నారు.తమ భూములను ఇచ్చిన టువంటి రైతులు తమకు రావలసిన కౌలు గురించి సదరు గుత్తేదారును అడుగగా సమాధానం చెప్పకపోగా వారిని నానా దుర్భాషలు ఆడుతున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అమాయకులైన రైతులను మోసం చేసి వారి యొక్క భూములను తక్కువ ధరకు తీసుకుని, మరల ఆ భూములను వ్యవసాయానికి పనికిరాకుండా చేస్తున్న గుత్తేదారుకు బుద్ధి వచ్చే విధంగా రైతులు తమ భూములను ఇవ్వమని చెప్పి ప్రతిఘటిస్తున్నారు.ముఖ్యంగా కుర్రి నాగేశ్వరరావు అనే ఒక రైతు భూమిని తన అవసరాలకోసం తీసుకొని,ప్రభుత్వం నుండి వచ్చినటువంటి డబ్బులతోనే సరిపెడుతూ గుత్తేదారు ఎలాంటి కౌలు డబ్బులు ఇచ్చే పరిస్థితి కనబడడం లేదు.కావునా మా యొక్క భూముల్లో గుట్టలు గుట్టలుగా పోసినటువంటి ఇసుకను తక్షణమే తీసేసి మా భూములను తిరిగి వ్యవసాయానికి ఆమోదయోగ్యంగా గుత్తేదారు తయారుచేసి అప్పచెప్పాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరొక పేద రైతు తన చేలో పత్తి తీయకముందే ఆ పత్తిచేలో గుత్తేదారు ఇసుక కుప్పలు పోసినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయి.ఇటువంటి పరిస్థితులలో అన్నారం రెవెన్యూ గ్రామస్థులు మాట్లాడుతూ.. సదరు గుత్తేదారుకు రెండు రోజుల సమయం ఇస్తున్నామని, ఈలోగా పైన చెప్పినటువంటి డిమాండ్ ను అమలుపరచకపోతే కమలాపురం గిరిజన సొసైటీ పేరుతో ఉన్నటువంటి ఇసుక ర్యాంపును సొసైటీ సభ్యులతో మాట్లాడి ఆ యొక్క ర్యాంపును నిలుపుదల చేయిస్తామని బాధిత రైతులు హెచ్చరించారు.



# లంచం ఇస్తే లైసెన్స్ జారీ

- **ఫెర్టిలైజర్ లైసెన్స్ కోసం రూ.1 లక్ష 25 వేలు డిమాండ్**
- **రూ.25 వేలు యుపిఐ ద్వారా బదిలి చేసిన బాధితుడు**
- **మరో లక్ష కోసం పలు మార్లు ఫోన్ చేసి డిమాండ్ చేసిన**
- **రాజేంద్రనగర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ డీన్ మంతటి గోవర్ధన్**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 07 డిడి 9 వార్త**

లంచం ఇస్తే లైసెన్స్ జారీ,

ఫెర్టిలైజర్ లైసెన్స్ కోసం రూ.1 లక్ష 25 వేలు డిమాండ్ చేసి అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిన రాజేంద్రనగర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ డీన్ మంతటి గోవర్ధన్. ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి ఎంత లోతుగా వేర్లు వేసుకుందో మరోసారి బహిర్గతమైంది.లైసెన్స్ కోసం దరఖాస్తు చేసిన సాధారణ పౌరుడిని వేదిస్తూ, బహిరంగంగానే లంచం డిమాండ్ చేసిన అగ్రికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ మంతటి గోవర్ధన్ చివరికి ఏసీబీ వలలో చిక్కాడు. వివరాల్లోకి వెళ్తే,ఫెర్టిలైజర్ లైసెన్స్ మంజూరు చేయాలంటే మొత్తం రూ.1 లక్ష 25 వేల లంచం ఇవ్వాలని గోవర్ధన్ బాధితుడిని డిమాండ్ చేసినట్లు తెలిసింది. "లంచం ఇస్తేనే లైసెన్స్"అన్న ధోరణితో,అధికార దుర్వినియోగానికి తెరలేపిన అతను,మొదటగా రూ.25 వేలను తన అసిస్టెంట్ కు యూపీఐ ద్వారా తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఇంతటితో ఆగకుండా, మిగిలిన రూ.1 లక్ష కోసం బాధితుడిపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడు.పలుమార్లు ఫోన్ చేసి వేధిస్తూ,డబ్బు వెంటనే ఇవ్వకపోతే లైసెన్స్ మంజూరు చేయబోమని బెదిరించినట్లు సమాచారం. ఈ వేధింపులకు విసిగిపోయిన బాధితుడు చివరకు ఏసీబీని ఆశ్రయించడంతో అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చింది.ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఉచ్చు పన్ని, గోవర్ధన్‌ను రంగే చేత పట్టుకునేలా ఆపరేషన్ నిర్వహించారు. లంచంగా రూ.1 లక్ష స్వీకరిస్తున్న సమయంలోనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన అగ్రికల్చర్ యూనివర్సిటీ పరిధిలో సంచలనం సృష్టించింది.ఈ సోదాల్లో అనుమానాస్పద నగదు లావాదేవీలు,కీలక పత్రాలు,లభించినట్లు సమాచారం.అతని ఆర్థిక లావాదేవీలపై కూడా అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ మాట్లాడుతూ..ప్రజల సేవ కోసం ఉన్న అధికారులు అవినీతి మార్గంలో నడవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.లంచాలు డిమాండ్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని సూచించారు.ఈ ఘటనతో రాజేంద్రనగర్ ప్రాంతంలో తీవ్ర చర్చ మొదలైంది."లైసెన్స్ కోసం కూడా లంచం తప్పదా.?"అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం దెబ్బతింటోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ సేవలను పొందాలంటే లంచం తప్పనిసరి అనే భావన పెరుగుతున్న నేపథ్యంలో,ఈ ఘటన మళ్లీ అవినీతి పై గట్టి ప్రశ్నలు లేవనెత్తుతోంది. అధికారుల దుర్వినియోగం ఎక్కడికి దారితీస్తుందో చెప్పే ఉదాహరణగా ఈ కేసు నిలిచింది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అధికారులు.





Press Note No. 49 Dated: 07.04.2026

ASSOCIATE DEAN, AGRONOMY, COLLEGE OF AGRICULTURE, PROF. JAYASHANKER TELANGANA AGRICULTURAL UNIVERSITY, RAJENDRA NAGAR, HYDERABAD IN ACB NET.

On 07.04.2026, the (AO) Dr. M. Goverdhan, Associate Dean, Agronomy, College of Agriculture, Prof. Jayashanker Telangana Agricultural University, Rajendra Nagar, Hyderabad was caught by the ACB, City Range-II unit when he demanded and accepted the additional bribe amount of Rs.1,00,000/- from the complainant. AO had earlier demanded and accepted the bribe amount of Rs.25,000 from the complainant for doing an official favor, i.e., "as a reward for issuing the Seed License to the Complainant's firm by the Agriculture Department, and as an undue advantage for ensuring that no further obstructions are created by the Agriculture Department officials in the Complainant's seed business".

The tainted bribe amount of Rs.1,00,000/- was recovered from the possession of the AO at his instance. Fingers of left hand of AO tested positive in chemical test. Thus, the AO performed his duty improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO is being arrested and produced before the Hon'ble Principal Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms WhatsApp (9440446106), Facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

Joint Director, Central Zone,
Anti-Corruption Bureau,
TG, Hyderabad.